

సత్యమేవ జయతే
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# జగనన్న అమ్మఒడి

జగనన్న అమ్మఒడి

## 9 నుంచి 12 తరగతుల విద్యార్థులకు అమ్మఒడి పథకం ద్వారా మీరు కోరితే నగదు బదులు లాప్‌టాప్

'జగనన్న అమ్మఒడి' పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న, అందుకోనున్న ప్రతి అక్క చెల్లెమ్మలకి హృదయపూర్వకంగా నమస్కరిస్తూ ఈ ఉత్తరం రాస్తున్నాను.

మన రాష్ట్రంలో నిరుపేద తల్లులు మీ పిల్లలని చదివించుకోవడానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం నేరుగా అందజేస్తే కష్టాలు కొంతవరకైనా తీరతాయనీ, మీ కలలు నెరవేరుతాయనీ భావించాను. అందుకని నవరత్నాలులో భాగంగా 'అమ్మఒడి' పథకం ప్రారంభించి ఆదుకుంటానని మాట ఇచ్చాను. ఆ మాట నిలుపుకుంటూ గత రెండు సంవత్సరాలుగా ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు అర్హులైన చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.15,000/- చొప్పున ఎలాంటి వివక్ష అవినీతి, ఆటంకం లేకుండా నేరుగా బదిలీ చేసిన సంగతి మీకు తెలుసు. ఈ పథకం రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశంలోనూ అందరి దృష్టి ఆకర్షించినది.

పుట్టిన ప్రతి బిడ్డకు అమ్మ ఒడి శ్రీరామరక్ష అయితే చదువులమ్మ బడిలో ఎదిగే పిల్లలకు 'అమ్మఒడి' పథకం శ్రీరామరక్ష లాంటిది. అమ్మఒడి ఒక్కటే కాకుండా 'జగనన్న గోరుముద్ద', 'మనబడి: నాడు-నేడు', 'జగనన్న విద్యాకానుక' వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి పేదబిడ్డ తలరాత మార్చే దిశగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తున్న సంగతి కూడా మీకు తెలుసు.

అయితే, కోవిడ్ మహమ్మారి లాంటి సమయంలో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు ఆన్‌లలైన్‌లో క్లాసులు నిర్వహిస్తే, ప్రభుత్వ బడులలో చదివే పేదింటి పిల్లలు చదువుకు దూరం కావడాన్ని మనమంతా చూస్తున్నాం. ఈ పరిస్థితి మారాలని, ఈ తరం పిల్లలు ఇంగ్లీషు మీడియం, కంప్యూటర్ల వాడకానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో వచ్చే ఏడాది నుంచి 9 నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మీరు కోరుకుంటే నగదు బదులు లాప్‌టాప్ ఇవ్వాలని నిర్ణయించాం. దీనితో పాటు గ్రామగ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించబోతున్నాం. మరో మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తాం.

పదేళ్ల తర్వాత ప్రపంచం మరింత ముందుకు పోనున్నది. మారబోయే ప్రపంచంలో ఈ పిల్లలు వెనకబడకూడదనే బాధ్యతతో మీ పిల్లలకు మేనమామగా మీకు ఈ సూచన చేస్తున్నాను. బ్రాండెడ్ లాప్‌టాప్స్ డ్యూయెల్ కోర్ (దానికి సమానమైన ప్రాసెసర్), 4 జీబీ రామ్, 500జీబీ హార్డ్ డిస్క్, 14 ఇంచుల తెర (స్క్రీన్), విండోస్ 10 (ఎస్టీఎఫ్), మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఆఫీస్, 3 సంవత్సరాల వారంటీతో ఉంటుంది. అవసరమైతే 7 రోజులలోనే రీప్లేస్‌మెంట్ లేదా రిపేర్ బాధ్యత గ్రామ సచివాలయం ద్వారా సంబంధిత కంపెనీ వారే చేయడం కూడా జరుగుతుంది. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ (మొబైల్ డివైస్ మేనేజ్‌మెంట్) ఇనస్టాల్ చేసి ఇవ్వడం ద్వారా గ్యాంబ్లింగ్ / అశ్లీలం వంటి చెడు/ హానికర వెబ్‌సైట్లను నిరోధించి వాటి ప్రభావం పిల్లలపై పడకుండా ఉండేలా చేయడం జరుగుతుంది. ఎక్కువ సంఖ్యలో లాప్‌టాప్స్ కొనుగోలు చేస్తున్నందున మార్కెట్లో దాదాపు 25-27 వేల రూపాయలున్న బ్రాండెడ్ లాప్‌టాప్స్ తక్కువ ధరకే అందుబాటులోకి వస్తాయి. లాప్‌టాప్స్ కొనుగోలు ప్రక్రియ రివర్స్ టెండరింగ్ ద్వారా చేసిన తరువాత వాటి విలువను నిర్ధారించడం జరుగుతుంది.

ఈ బ్రాండెడ్ లాప్‌టాప్స్‌తో మీ పిల్లలు ఈ కింది విధమైన పనులు చేసుకోవచ్చు.

- ఆన్‌లైన్‌లో పాఠాలు వినొచ్చు.
- ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో చదువుకు సంబంధించి వీడియోలు చూసుకోవచ్చు.
- డిజిటల్ రూపంలో ఉన్న పుస్తకాలు చదువుకోవచ్చు.
- ఇంటర్నెట్‌లో చదువుకు సంబంధించి అపారంగా సమాచారాన్ని వెతకొచ్చు.
- నీట్ / జెఈఈ వంటి పోటీ పరీక్షలు కోచింగ్ తీసుకోవచ్చు.
- ఈమెయిల్ ఇవ్వవచ్చు. పొందవచ్చు.
- మైక్రోసాఫ్ట్ ఆఫీస్, వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి వాటితో ప్రాజెక్టు పనులు చేయవచ్చు.

కాబట్టి మీ బిడ్డకు 'అమ్మఒడి' పథకంలో నగదు బదులు లావ్‌టావ్ కోరుకున్నట్లయితే మీ యొక్క అంగీకారాన్ని ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

మీ ఆత్మీయ
వైయస్ జగన్.
(వై.యస్.జగన్ మోహన్ రెడ్డి)
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

---

నెం:

### 'జగనన్న అమ్మఒడి' పథకంలో భాగంగా నగదు/ లాప్‌టాప్ ఎంపిక

| | |
|---|---|
| చి॥ --------------, -----వ తరగతి ------------------ పాఠశాలలో చదువుతున్న యొక్క తల్లి శ్రీమతి ------------------ అయిన నేను ప్రభుత్వం వారు 'జగనన్న అమ్మఒడి' పథకం ద్వారా అందిస్తున్న లాప్‌టాప్ తీసుకోవటానికి అంగీకారాన్ని తెలియజేస్తున్నాను. | తల్లి సంతకం |
| చి॥ --------------, -----వ తరగతి ------------------ పాఠశాలలో చదువుతున్న యొక్క తల్లి శ్రీమతి ------------------ అయిన నేను ప్రభుత్వం వారు 'జగనన్న అమ్మఒడి' పథకం ద్వారా అందిస్తున్న నగదు రూ.15,000/- తీసుకోవటానికి అంగీకారాన్ని తెలియజేస్తున్నాను. | తల్లి సంతకం |